

సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద గురువారం 1902 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు 1110 క్యూసెక్కులు వదిలారు.



ముక్కోటి ఉత్సవాలపై నేడు సమీక్ష

మంగళగిరి: స్థానిక శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో జనవరి 10న జరగబోయే ముక్కోటి ఉత్సవాలపై శుక్రవారం సమీక్షా సమావేశం ఉంటుందని ఈవో ఎ.రామకోటిరెడ్డి తెలిపారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 586.40 అడుగుల వద్ద ఉంది. కుడి కాలువకు 8,067 క్యూసెక్కులు విడుదలవుతోంది.

న్యూస్‌రీల్

ఆరు మండలాల్లో వర్షం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు ఆరు మండలాల్లో వర్షం పడింది. అత్యధికంగా చేబ్రోలు మండలంలో 26 మిల్లీ మీటర్లు వర్షపాతం కురిసింది. అత్యల్పంగా కాకుమాను మండలంలో 0.4 మి.మీ. పడింది. సగటు 2.1 మి.మీ.గా నమోదైంది. మండలాలవారీగా కొల్లిపరలో 6.2, వట్టిచెరుకూరు 2.8, పొన్నూరు 2, తెనాలి మండలంలో 0.6 మి.మీ. చొప్పున కురిసింది.

ఆర్టీసీ ఏసీ బస్సుల చార్జీలో రాయితీ



పట్నంబజారు: ఏపీఎస్ ఆర్టీసీ ఏసీ బస్సుల్లో రాయితీతో కూడా ప్రయాణాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఎం ఎం.రవి కాంత్ చెప్పారు. ఆర్టీసీ బస్టాండ్‌లో ఆయన చాంబర్‌లో గురువారం ఏసీ బస్సుల్లో చార్జీల రాయితీ ధరల కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆర్‌ఎం మాట్లాడుతూ... అమరావతి ఏసీ బస్సుల్లో 20 శాతం, ఇంద్ర ఏసీ బస్సుల్లో 10 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు నుంచి బీహెచ్‌ఈఎల్ వరకు మిర్యాలగూడ రూట్‌లో అమరావతి బస్సుకు మామూలు చార్జి రూ. 870 కాగా, ఈ నెలలో రూ. 720 తీసుకుంటున్నట్లు తెలిపారు. అమరావతి, ఇంద్ర బస్సులకు 20 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు సత్యనారాయణ, షేక్ అబ్దుల్ సలాం, జి.నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సమస్యలపై కంట్రోల్ రూమ్

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

గుంటూరు వెస్ట్ : జిల్లాలో ధాన్యం విక్రయాల సమయంలో రైతులకు ఏమైనా ఇబ్బందులుంటే వెంటనే కంట్రోల్ రూమ్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన కలెక్టర్ల సమావేశానికి స్థానిక కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా ఆమె పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 156 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఇటీవల మిల్లర్లతోనూ సమావేశాలు నిర్వహించి సమస్యలు తెలుసుకున్నామని చెప్పారు. రైతులకు ఏ–గ్రేడ్ క్వింటాకు రూ.2,320, సాధారణ రకం రూ.2,300 మద్దతు ధర ప్రభుత్వం ఇస్తోందని తెలిపారు. రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. విక్రయాల సమయంలో ఇబ్బందులు ఎదురైతే జిల్లా కంట్రోల్ రూమ్‌ను 94913 92717 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎస్‌ఓ కోమలి పద్మ, సివిల్ సప్లైస్ డీఎం జి.లక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

యార్డులో 52,275 బస్తాల మిర్చి విక్రయం



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 49,078 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 52,275 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి రూ. 15,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.7,500 నుంచి 16,300 వరకు లభించింది. ఏసీ కామన్ రకం మిర్చి రూ. 7,700 నుంచి రూ. 14,500 వరకు లభించింది. ఏసీ ప్రత్యేక రకం రూ. 7,500 నుంచి రూ. 16,500 వరకు ధర పలికింది. తాలు రకం మిర్చికి రూ.4,000 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 38,121 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి వి.ఆంజనేయులు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

నరసరావుపేటటౌన్: పోక్సో కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు టూటౌన్ సీఐ హైమారావు గురువారం తెలిపారు. బరంపేట ప్రాంతానికి చెందిన బాలికని చాకిరాల మిట్టకు చెందిన కటారి గోపి ప్రేమ పేరుతో మోసం చేసినట్లు బాధితురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదుతో గత నెల 29న కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు.

ఈ మాత్రానికీ దిక్కులేదు!

గుంటూరు జీజీహెచ్‌లో మందుల కొరత తీవ్రం

- ఏపీఎంఎస్ఐడీసీ నుంచి సరఫరా అరకొర
- సర్జికల్ గ్లౌజ్‌లు, గ్యాస్ టాబెట్లూ కరువే
- బయటే కొనుగోలు చేస్తున్న రోగులు
- గ్లౌజులు లేక వైద్యులు, సిబ్బందికి తిప్పలు
- టెండర్లపై చోద్యం చూస్తున్న అధికారులు



గుంటూరు జీజీహెచ్‌లో జనరిక్ మందుల షాపు



కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే పేదలకు ఉన్న సౌకర్యాలనూ దూరం చేస్తోంది. నిరుపేదల వైద్యానికి పెద్దాసుపత్రిగా పేరొందిన గుంటూరు జీజీహెచ్‌లో తగిన మందులే లేకుండా చేసింది. వందల కిలోమీటర్ల నుంచి వచ్చే వారికి ఇది మరింత ఆర్థికభారంగా మారింది. బయటే కొనుగోలు చేయాలని వైద్యులు చెబుతుండటంతో వ్యయప్రయాసలు తప్పడం లేదు. అసలే రోగంతో అల్లాడుతున్న ప్రజలు.. కూటమి సర్కారు తీరుతో విలవిల్లాడుతున్నారు. ఔషధాలు లేకున్నా.. అధికారులు టెండర్లను పిలవడానికి మీనమేషాలు లెక్కిస్తూ కూర్చున్నారు.

గుంటూరు మెడికల్ : పేదల పెద్దాసుపత్రిగా పేరు పొందిన గుంటూరు జీజీహెచ్‌లో మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. సుమారు ఏడు జిల్లాలకు చెందిన రోగులు ఈ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్నారు. ఎంతో దూరం నుంచి వచ్చిన వారు మందులు బయట కొనుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు సరఫరా చేయాల్సిన ఏపీఎంఎస్ఐడీసీ సంస్థ అరకొరగా ఇస్తోంది. స్థానికంగా 20 శాతం కోటాలో మందులు కొనుగోలు చేసి రోగులకు అందించాల్సిన ఆసుపత్రి అధికారులు సైతం టెండర్లు పిలవకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పేద రోగులు మందుల కొనుగోలుకు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

గ్యాస్ టాబ్లెట్లు కూడా లేవు..

వివిధ రకాల వ్యాధులకు రెగ్యులర్‌గా మందులు వేసుకునేవారు కడుపులో గ్యాస్, మంట సమస్య తలెత్తకుండా ప్యాంటాప్రొజోల్ వాడతారు. జీజీహెచ్‌లో ఈ మాత్రలు కూడా లేకపోవటంతో రోగులు బయట కొనుక్కుంటున్నారు. నరాలు, కండరాలు, నీరసం, ఇతర అనారోగ్య సమస్యల నివారణ కోసం మల్టీ విటమిన్ టాబ్లెట్స్ వాడతారు. ఆస్పత్రిలో కొన్ని నెలలుగా మల్టీ విటమిన్ టాబెట్ల పంపిణీ లేకపోవటంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. న్యూరాలజీలో ఫిట్స్ రోగులకు వాడే మందులు, కార్డియాలజీ, న్యూరో సర్జరీ, పీడియాట్రిక్ సర్జరీ లాంటి సూపర్ స్పెషాలిటీ వైద్య విభాగాల్లో కూడా మందుల కొరత ఉంది. తీవ్రమైన గాయాలు, ఇన్‌ఫెక్షన్స్‌ను కట్టడి చేసేందుకు వినియోగించే మోనోసెఫ్, సెఫటాగ్జిమ్ వంటి యాంటీబయాటిక్స్ మందులు కూడా లేవు. షుగర్ పేషెంట్లు రోజూ వ్యాధి నియంత్రణకు వినియోగించే ఇన్సులిన్ కూడా అందుబాటులో లేదు. రోగులను వైద్యులు పరీక్షించేందుకు వినియోగించే ఎగ్జామినేషన్ గ్లౌజులు, ఆపరేషన్లకు వాడే సర్జికల్ గ్లౌజులకూ దిక్కులేదు. దీంతో వైద్యులు, సిబ్బంది నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్‌లలో సిబ్బందికి ఈ సమస్య ఎక్కువగా ఉంది. ప్లాస్టిక్ యాప్రాన్లు సైతం లేకపోవడంతో అవస్థలకు గురవుతున్నారు. ఐవీ క్యాన్‌లు, ఇన్సులిన్ సిరంజులు, నార్మల్ సిరంజులు, రెగ్యులర్‌గా ఏపీఎంఎస్ఐడీసీ నుంచి సరఫరా అయ్యే మందుల్లో 20 నుంచి 40 శాతం పంపిణీ లేకపోవడంతో జీజీహెచ్‌లో రోగులు, వైద్య సిబ్బంది, వైద్యులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశాం

జీజీహెచ్‌లో మందుల కొరత లేకుండా ప్రత్యామ్నాయంగా ఇతర ఆసుపత్రుల నుంచి తీసుకొచ్చి రోగులకు అందజేస్తున్నామని సూపరింటెండెంట్ డాక్టర్ యశస్వి రమణ తెలిపారు. మూడు రోజుల్లో టెండర్లు పిలిచి కాంట్రాక్టర్ ద్వారా మందులు సరఫరా అయ్యేలా చూస్తామని పేర్కొన్నారు.

టెండర్ల ప్రక్రియలో జాప్యం

ఆసుపత్రుల్లో మందులు, సర్జికల్ గ్లౌజ్‌ల వంటి వాటి కొరత తలెత్తకుండా అధికారులు టెండర్లు పిలవాల్సి ఉంది. వాటిని ఖరారు చేసి కాంట్రాక్టర్ ద్వారా కొనుగోలు చేసి రోగులకు ఉచితంగా అందజేయాలి. ఈ మేరకు ఆదేశాలు గత నెలలో ఉన్నతాధికారుల నుంచి ఆసుపత్రి అధికారులకు అందాయి. అయినప్పటికీ టెండర్లు పిలవకుండా చోద్యం చూస్తున్నారు. కార్యాలయ ఉద్యోగులు కొందరు ఈ టెండర్ల ప్రక్రియను పక్కన పెట్టారు. తమకు నచ్చిన వారిని పిలిపించి అధిక మొత్తంలో వారికి డబ్బులు చెల్లిస్తూ కొన్ని రకాల మందులు కొనుగోలు చేస్తున్నారు. స్వలాభంతో జేబులు నింపుకొంటున్నారనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

రేపు మెగా పేరెంట్- టీచర్స్ మీట్‌కు ఏర్పాట్లు

- జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక



గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 7వ తేదీన మెగా పేరెంట్ – టీచర్స్ సమావేశాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక చెప్పారు. ఆమె గురువారం ''సాక్షి''తో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని 1,063 పాఠశాలల్లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 7న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశమవుతారని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రగతిపై సూచనలను స్వీకరిస్తారని చెప్పారు. ఎస్ఏ–1, ఎస్ఏ–2 పరీక్షల్లో విద్యార్థుల ప్రగతిని తెలియచేసే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందజేస్తారని పేర్కొన్నారు. పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో పాఠశాలకు సంబంధించిన అన్ని అంశాలపై చర్చిస్తారన్నారు. విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల కల్పన, సౌకర్యాల అభివృద్ధి, మధ్యాహ్న భోజనం నాణ్యత వంటి అంశాలపై చర్చిస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఉంటాయని చెప్పారు. ఆ రోజు మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే సమావేశంపై అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు సూచనలు, షెడ్యూల్ జారీ చేశామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల్లో మహిళలకు ముగ్గుల పోటీలు, పురుషులకు టగ్ ఆఫ్ వార్ నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం ఆరగించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం నుంచి విద్యార్థులను వారి తల్లిదండ్రులతో ఇళ్లకు పంపిస్తామని చెప్పారు. సమావేశం నిర్వహణకు ప్రభుత్వం ఆయా పాఠశాలల విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఇప్పటికే అవసరమైన నిధులు విడుదల చేసిందన్నారు.



శివ థియేటర్‌లో ప్రేక్షకుల కోలాహలం

నగరంలో 'పుష్ప–2' సందడి

- అల్లు అర్జున్ అభిమానుల కేరింతలు

నగరంపాలెం: అగ్ర నటుడు అల్లు అర్జున్ నటించిన పుష్ప–2 చిత్రం గురువారం థియేటర్లలో సందడి చేసింది. గుంటూరు నగరంలోని థియేటర్ల వద్ద అభిమానుల సందడి నెలకొంది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన పుష్ప గతంలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించింది. ఈ క్రమంలో అల్లు అర్జున్‌కు జాతీయ అవార్డు రావడంతో పుష్ప–2 చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగాయి. గుంటూరు నగరంలోని 32 థియేటర్లలో ఇరవై మల్టీప్లెక్స్‌లు ఉన్నాయి. ఒకట్రెండు మినహా అన్ని చోట్లా ఈ చిత్రం ప్రదర్శితమైంది. ముందస్తు ప్రదర్శనలు వేశారు. గురువారం చాలా థియేటర్లలో ఆరు షోలు పడ్డాయి. అభిమానులు సినిమా చూస్తూ కేరింతలు కొట్టారు. అల్లు అర్జున్ డైలాగులకు ఈలలు వేస్తూ సందడి చేశారు. పుష్ప నేషనల్ అనుకుంటివా, ఇంటర్నేషనల్ అనే పవర్‌ఫుల్ డైలాగుకు ప్రేక్షకులు, అభిమాన సంఘాల ప్రతినిధులు చిందులేశారు. బయటకొచ్చాక పల్లవి డీలక్స్ తదితర చోట్ల అల్లు అర్జున్ ఫ్లెక్సీలకు అభిమానులు పాలాభిషేకం చేశారు. సినిమా సూపర్ హిట్ అని పేర్కొన్నారు.

పట్టభద్రులూ... జాబితాలో మీ పేరుందా?

- పలుచోట్ల దరఖాస్తు చేసినా రాని ఓటు హక్కు
- జాబితాలో పేరు లేకుంటే మరో అవకాశం

ప్రత్తిపాడు: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం ప్రత్తిపాడుకు చెందిన ఓ వ్యక్తి గత నెలలో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. కార్యాలయం సిబ్బంది అక్‌నాలెడ్జ్‌మెంట్ కూడా ఇచ్చారు. ఇటీవల విడుదల చేసిన ఓటర్ల జాబితాలో మాత్రం ఆయన పేరు లేదు. ఇదేంటని కార్యాలయం సిబ్బందిని అడిగితే తమకు తెలియదని పేర్కొన్నారు.

- ప్రత్తిపాడు గ్రామానికి చెందిన మరో మహిళకూ ఇదే పరిస్థితి ఎదురైంది. దరఖాస్తు చేశాక అక్‌నాలెడ్జ్‌మెంట్ ఇచ్చారు. జాబితాలో పేరు కనిపించలేదు. కార్యాలయంలో అడిగితే.. అప్లికేషన్ ఇచ్చిన వారిని అడగాలని కార్యాలయం సిబ్బంది నిర్లక్ష్యంగా చెప్పారు. ప్రత్తిపాడు నుంచి బదిలీపై వెళ్లిన వారిని అడగాలని ఉచిత సలహా ఇచ్చారు. విషయం తహసీల్దార్ దృష్టికి వెళ్లడంతో ఆయన చొరవ తీసుకుని పైఇద్దరితో మళ్లీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేయించారు.



స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఫారం–18 స్వీకరిస్తున్న బీఎల్‌వోలు (ఫైల్)

పలువురి పేర్లు గల్లంతు

గుంటూరు, కృష్ణా ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి గత అక్టోబరు నుంచి నవంబరు 6వ తేదీ వరకు ఓటు హక్కు కోసం దరఖాస్తులను ఆన్‌లైన్‌తోపాటు మాన్యువల్‌గా స్వీకరించారు. అర్హత ఉన్న వారంతా ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించి నవంబరు 23వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేశారు. నమోదు చేసుకున్న వారిలో కొందరి పేర్లు ఈ జాబితాలో లేవు. దరఖాస్తు చేసుకున్న వారు అయోమయానికి గురవుతున్నారు. ఓటు ఎందుకు రాలేదో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. ప్రత్తిపాడు మండలంలో ముసాయిదా జాబితా ప్రకారం 1,001 మంది ఓటర్లు ఉన్నారు.

9వ తేదీ వరకు అవకాశం..

ఈ ఎన్నికకు సంబంధించి నూతనంగా ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు, ఇప్పటికే జాబితాలో పేర్లు ఉన్నా వివరాలలో తప్పులు సవరించుకునేందుకు మరో అవకాశం కల్పించారు. ఈ నెల 9వ తేదీ వరకు వీటికి సమయం ఉంది.

దరఖాస్తు చేసుకోవాలి



ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి అర్హత ఉన్న వారు ఓటు హక్కు కోసం ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫారం–18ను పూర్తి చేసి తహసీల్దార్ కార్యాలయంలో అందించాలి. విచారించి అర్హత ఉంటే ఓటు హక్కు కల్పిస్తాం. ఇప్పటికే జాబితాలో పేర్లు ఉన్న వారు కూడా తప్పులను సవరించుకునేందుకు అవకాశం ఉంది. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– జి. కరుణకుమార్, తహసీల్దార్, ప్రత్తిపాడు

ఆచార్యా.. ఉండదా ఏ చర్యా?

ఏఎన్‌యూ.. ఉన్నత విద్యకు నిలయమైన ఈ వర్సిటీలో నిత్యం విద్యార్థినులు, మహిళలు ఇబ్బంది పడుతున్నారు. స్వాక్షాత్తు విద్యాశాఖ మంత్రి ఇలాకాలోనే వారికి రక్షణ కరువైంది. నాడు టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా రిషితేశ్వరి ఆత్మహత్య చేసుకోగా.. నేడు ఓ మహిళా పరిశోధకురాలిపై వేధింపుల పర్వం వెలుగులోకి వచ్చింది. ఇక వసతి గృహాల నిర్వహణను ప్రశ్నించినందుకు బెదిరింపుల పరంపర గురించి విద్యార్థినులు వాపోతున్నారు.

ఏఎన్‌యూలో నిత్యం దారుణాలు

- నాడు రిషితేశ్వరిని పొట్టనపెట్టుకున్న వైనం
- మానవత్వం చూపని టీడీపీ ప్రభుత్వం
- నిన్న రోడ్డెక్కిన వసతి గృహాల విద్యార్థినులు
- నేడు మహిళా పరిశోధకురాలికి లైంగిక వేధింపులు
- కనీసం స్పందించని కూటమి సర్కారు
- జిల్లా ఎస్పీని ఆశ్రయించిన బాధితురాలు
- తప్పనిసరి పరిస్థితుల్లో విచారణకు కమిటీ
- న్యాయం చేస్తారా.. నీరుగారుస్తారా?!

సాక్షి ప్రతినిధి, గుంటూరు: వేధింపులు, ఆకలి కేకలు, అవమానాలు... ఇలాంటి ఘటనలు తెరపైకి రావడంతో అసలు ఏఎన్‌యూలో ఏం జరుగుతోందనే చర్చ సర్వత్రా తెరపైకి వచ్చింది. ఇంత జరుగుతున్నా పాలకులు పట్టించుకుంటున్నారా..? మహిళల రక్షణ మనకెందుకులే అని గాలి కొదిలేశారా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో ఉన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో వెలుగులోకి వస్తున్న మహిళలపై వేధింపులు, ఆకలి కేకలు, బెదిరింపుల వంటి ఘటనలు అటు మంత్రి, ఇటు కూటమి ప్రభుత్వానికి మహిళా సంక్షేమంపై ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నాయి. నాటి రిషితేశ్వరి ఘటన, నేడు చోటు చేసుకుంటున్న పరిణామాలు పరిశీలిస్తే టీడీపీ వైఖరి ఇట్టే అర్థమవుతోంది.

నాడు నిండు ప్రాణం బలి

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో 2015లో బ్యాచిలర్ ఆఫ్ ఆర్కిటెక్చర్ చదువుతున్న విద్యార్థిని రిషితేశ్వరి బాలికల వసతి గృహంలో ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటన అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం అయ్యింది. తనను వేధింపులకు గురి చేస్తున్నారని ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్, వసతి గృహాల అధికారులకు రిషితేశ్వరి చెప్పినా వారు స్పందించకపోవడం వల్లే ఆమె ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందని అప్పట్లో ఆమె సహచర విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు గళమెత్తాయి. బాధ్యులను కఠినంగా శిక్షించాలని నినదించాయి. కానీ వారిని శిక్షించాల్సిన అప్పటి టీడీపీ ప్రభుత్వం విచారణ కమిటీలు, విద్యార్థి సంఘాలపై చర్యల పేరుతో వాస్తవాన్ని కప్పిపుచ్చింది. దీంతో రిషితేశ్వరి కుటుంబ సభ్యులు, సమాజంలో న్యాయాన్ని కాంక్షించేవారు తీవ్ర నిరాశకు గురయ్యారు. అప్పట్లో నిందితులపై ఆరోపణలు నిరూపించే ఆధారాలు సరిగ్గా సేకరించకపోవడంతో ఇటీవల రిషితేశ్వరి కేసును కోర్టు కొట్టి వేస్తూ తీర్పునిచ్చిందనే వాదనలు బలంగా ఉన్నాయి.



ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

భోజనం నాణ్యతపై విద్యార్థినులు భగ్గు

తాజాగా టీడీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏఎన్‌యూలో మహిళలపై వేధింపులు, విద్యార్థినులకు ఇబ్బందులు షరా మామూలుగా మారాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళా వసతి గృహంలో తమకు పెట్టే ఆహారంలో జెర్రులు వచ్చాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని విద్యార్థినులు వాపోయారు. కొద్ది రోజులకే అన్నంలో కప్ప, పురుగులు రావడంతో వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భోజనం తినలేక కొందరు ఇళ్లకు వెళ్లిపోయిన పరిస్థితులూ వచ్చాయి. తమ బాధలు చెబితే వార్డెన్ బెదిరింపులకు దిగేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. గత్యంతరం లేక విద్యార్థినులందరూ అర్ధరాత్రి వేళ మహిళా వసతి గృహం, పరిపాలనా భవనం ముందు ఇటీవల ధర్నాకు దిగారు. సర్దిచెప్పేందుకు ప్రయత్నించిన ఉన్నతాధికారులపై ఆగ్రహావేశాలతో ఊగిపోయారు. వారి పిల్లలకు కూడా ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఇదే తరహాలో వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. న్యాయం చేయాలని జాతీయ రహదారిపై ధర్నాకూ సిద్ధపడ్డారు. పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో వెనుదిరిగి యూనివర్సిటీలోనే నిరసన కొనసాగించారు. ప్రభుత్వం ఓ విచారణ కమిటీని నియమించి చేతులు దులుపుకొంది. వర్సిటీ యంత్రాంగం కూడా ఈ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని విద్యార్థినులు బహిరంగంగానే మండిపడుతున్నారు.

వెలుగులోకి లైంగిక వేధింపుల వ్యవహారం

తనపై ఓ ఆచార్యుడు, ఆయన పరిశోధకుడు లైంగిక వేధింపులకు పాల్పడటంతోపాటు ప్రాణహాని తలపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ పరిశోధకురాలు నేరుగా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వర్సిటీలో తనకు న్యాయం జరగదని నిర్ణయించుకుని, పోలీసులను ఆశ్రయించినట్లు బాధితురాలు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేయడంతో తమకూ తప్పదన్నట్లు వర్సిటీ కూడా శాఖాపరమైన విచారణ కమిటీని నియమిస్తున్నట్లు ప్రకటించింది. అంకితభావంతో సమస్యల పరిష్కార చర్యలేవీ తీసుకోలేదు. సాక్షాత్తూ విద్యాశాఖామంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో ఉన్న ఏఎన్‌యూలోనే మహిళలు, విద్యార్థినుల పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఇక రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఎలా ఉంటుందో చెప్పనక్కర్లేదని విద్యావేత్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సంరక్షణ, సంక్షేమం విషయంలో టీడీపీ గ్లోబెల్ ప్రచారం మాని నిజమైన చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. **2,500** గరిష్ఠం : రూ. **3,200**

మోడల్ ధర రూ. **2,800**

క్లుప్తంగా

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ మీదుగా అయ్యప్ప భక్తుల కోసం శబరిమల ప్రత్యేక రైళ్లు నడపనున్నారు. ఈ మేరకు గుంటూరు రైల్వే డివిజన్ సీనియర్ డీసీఎం డాక్టర్ ప్రదీప్‌కుమార్ గురువారం వెల్లడించారు.

- నంబరు 07193 మౌలాలి – కొల్లం రైలు ఈ నెల 11, 18, 25 తేదీల్లో, 07194 కొల్లం – మౌలాలి రైలు ఈ నెల 13, 20, 27 తేదీల్లో, 07149 మౌలాలి – కొల్లం రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో, 07150 కొల్లం – మౌలాలి రైలు ఈ నెల 16, 23, 30 తేదీల్లో అందుబాటులో ఉంటుంది.
- నంబరు 07155 కాకినాడ టౌన్ – కొల్లం రైలు వచ్చే ఏడాది జనవరి 6, 13 తేదీల్లో, 07156 కొల్లం – కాకినాడ టౌన్ రైలు జనవరి 8, 15 తేదీల్లో, 07157 నర్సాపూర్ – కొల్లం రైలు జనవరి 20, 27 తేదీల్లో, 07158 కొల్లం – నర్సాపూర్ రైలు జనవరి 22, 29 తేదీల్లో నడపనున్నారు.

సికింద్రాబాద్ – విల్లుపురం మధ్య...

- నంబరు 07601 సికింద్రాబాద్ – విల్లుపురం రైలు ఈ నెల 12న సికింద్రాబాద్ నుంచి సాయంత్రం 7.40 గంటలకు బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం ఒంటి గంటకు విల్లుపురం చేరుకుంటుంది. నంబరు 07602 విల్లుపురం – సికింద్రాబాద్ రైలు ఈ నెల 13న విల్లుపురం నుంచి సాయంత్రం 4.05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9.40 గంటలకు సికింద్రాబాద్ వస్తుంది. మౌలాలి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి మీదుగా ఈ రైళ్లు రాకపోకలు సాగిస్తాయి.

గుర్తుతెలియని మృతదేహం



కాలువలో మృతదేహం

చీరాల: స్ట్రయిట్ కట్ కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. చీరాల మండలం ఈపూరుపాలెం రైల్వే బ్రిడ్జి వద్ద స్ట్రయిట్ కట్ కాలువలో గుర్తు తెలియని మృతదేహాన్ని గురువారం స్థానికులు గుర్తించారు. రైల్వే వంతెన సమీపంలో కాలువలో ఉన్న మృతదేహం ఉండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లు గురించి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

బాపట్ల: ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు గురువారం బాపట్లకు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ జె వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, సభా వేదిక ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లు ప్రారంభమవుతాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి పార్థసారథి తెలిపారు. బాపట్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల, చీరాల, పర్చూరు ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్రవర్మ, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖర్‌బాబు, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు ప్రత్యేక బందోబస్తు :ఎస్పీ తుషార్ డూడీ

బాపట్ల: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల పర్యటన నేపథ్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తుషార్ డూడీ చెప్పారు. బందోబస్తు ఏర్పాట్లను ఎస్పీ గురువారం పరిశీలించారు. అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. రూట్ మ్యాప్‌ను పరిశీలించారు. కాన్వాయ్ ఏర్పాట్లను సంబంధిత అధికారులకు కేటాయించారు. సభ వద్ద పార్కింగ్, వీఐపీల వాహనాల పార్కింగ్‌పై ప్రత్యేకంగా సమీక్షించారు. హెలిపాడ్ వద్దకు వచ్చే ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తులు వేచివుండు ప్రదేశం వద్ద తగిన ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలని, వాహనాల పార్కింగ్ ప్రదేశంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రవేశ మార్గాలలో ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన పాస్‌లు, ఆహ్వాన పత్రాలు ఉన్న వారిని మాత్రమే అనుమతించాలని పోలీస్ అధికారులకు సూచించారు. బందోబస్తు విధులకు హాజరయ్యే పోలీస్ అధికారులు, సిబ్బందికి శుక్రవారం ఉదయం పాస్‌లు జారీచేయాలని ఆదేశించారు.

ఫీజుల కోసం వేధిస్తే చర్యలు తీసుకోవాలి

- వైఎస్సార్‌సీపీ విద్యార్థి సంఘం నాయకులు
- ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాల తీరుపై తీవ్ర ఆగ్రహం



ఆచార్య కె. రామమోహనరావుకు వినతిప్రతం అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం నేతలు

తాడేపల్లి రూరల్: కౌన్సెలింగ్ కోటాలో చేరిన విద్యార్థుల్ని ఫీజుల కోసం వేధిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. రామమోహనరావును వైఎస్సార్ విద్యార్థి సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రవిచంద్ర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థులపై తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నాయని పేర్కొన్నారు. మొత్తం ఫీజు ముందే చెల్లించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం కళాశాలల ఖాతాల్లోకి నేరుగా ఫీజు జమ చేస్తుందని, అప్పుడు వెనక్కి ఇస్తామని యాజమాన్యాలు పేర్కొంటున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో ఫీజు రీఎంబర్స్‌మెంట్ ఇవ్వని కారణంగా విద్యార్థులు అర్ధాంతంగా చదువు మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఏ మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ఒకవైపు రూ.3,900 కోట్ల ఫీజు బకాయిల్ని కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదని ఆరోపించారు. నిబంధనల్ని పాటించకుండా ఫీజుల కోసం విద్యార్థుల్ని వేధిస్తున్న ఇంజినీరింగ్ కళాశాలలపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు చేపట్టాలని వినతిప్రతం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ విద్యార్థి సంఘం నాయకులు కె. శివారెడ్డి, ఐ. శ్రీనివాస్, ప్రతాప్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విజయ్ మర్చంట్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లు

విజయవాడ స్పోర్ట్స్: బీసీసీఐ దేశవాళీ టోర్నీ విజయ్ మర్చంట్ ట్రోఫీ గ్రూప్–డి క్రికెట్ మ్యాచ్‌లు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్(ఏసీఏ) అధ్యక్షుడు, ఎంపీ కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్‌బాబు వెల్లడించారు. ఈ నెల 30వ తేదీ వరకు జరిగే ఈ మ్యాచ్‌ల కోసం మంగళగిరి ఏసీఏ క్రికెట్ స్టేడియం, మూలపాడులోని డీవీఆర్, సీపీ మైదానాలను సిద్ధం చేశామన్నారు. ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు కర్ణాటక–విదర్భ, రాజస్థాన్–ఝార్ఖండ్, అస్సాం–ఉత్తరాఖండ్, 11 నుంచి 13 వరకు రాజస్థాన్–ఉత్తరాఖండ్, ఝార్ఖండ్–కర్ణాటక, జమ్మూ కశ్మీర్–విదర్భ, 17 నుంచి 19 వరకు రాజస్థాన్–విదర్భ, జమ్మూ కశ్మీర్–కర్ణాటక, ఝార్ఖండ్–ఉత్తరాఖండ్, 22 నుంచి 24 వరకు కర్ణాటక–ఉత్తరాఖండ్, రాజస్థాన్–జమ్మూ కశ్మీర్, ఝార్ఖండ్–విదర్భ, 28 నుంచి 30 వరకు జమ్మూకశ్మీర్–ఝార్ఖండ్, ఉత్తరాఖండ్–విదర్భ, రాజస్థాన్–కర్ణాటక జట్లు తలపడతాయన్నారు.

యువతిని మోసగించిన ప్రియుడిపై కేసు

పెదకాకాని: యువతిని ప్రేమించానని చెప్పి దగ్గరైన యువకుడు ఆపై పెళ్లి చేసుకోకుండా మోసం చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... పెదకాకాని మండలంలోని నంబూరు విజయభాస్కర్ నగర్‌కు చెందిన కోడూరి పృథ్వీ అలియాస్ పృథ్వీరాజ్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గెస్ట్ ఫ్యాకల్టీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అదే ప్రాంతానికి చెందిన ఓ యువతి ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతోంది. వీరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. పృథ్వీకి ల్యాప్‌టాప్, కొంత నగదు కూడా ఇచ్చినట్లు ఆమె తెలిపింది. ఈ క్రమంలో పలుమార్లు వారు దగ్గరయ్యారు. పెళ్లి చేసుకోవాలని కోరితే పృథ్వీ నిరాకరించాడు. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరు పరచగా, రిమాండ్ విధించినట్లు సీఐ టి.పి. నారాయణస్వామి తెలిపారు.

విజ్ఞాన్ – థెరల్లైన్ ఫార్మా ఒప్పందం



పత్రాలను మార్చుకుంటున్న థెరల్లైన్ ఫార్మా సీఈవో, విజ్ఞాన్ డీన్‌లు

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ – హైదరాబాద్‌లోని థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో థెరల్లైన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్ యలమంచిలి శ్రీనివాసరావుతో యూనివర్సిటీ డీన్ పీసీఎఫ్ డాక్టర్ దిరిశాల విజయరాము అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన ఎం ఫార్మసీ విద్యార్థులకు నెలకు రూ.10 వేల చొప్పున రెండు సంవత్సరాలు అందిస్తామన్నారు. 2024–25 విద్యా సంవత్సరం నుంచి 5 బ్యాచ్‌ల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ అందిస్తామని చెప్పారు. ఫ్యాకల్టీ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్, ఉమ్మడి పరిశోధనలు, ఫ్యాకల్టీ ట్రెనింగ్, అకడమిక్ ట్రైనింగ్, టెక్నికల్ అసిస్టెన్స్‌తో డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభంగా చేయవచ్చన్నారు. యలమంచిలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ఒప్పందంతో అధ్యాపకులను, విద్యార్థులను కొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాక్సింగ్ క్రీడాకారుల ఎంపిక తీరుపై విమర్శలు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గురువారం జరిగిన అంతర్ కళాశాలల బాక్సింగ్ టోర్నమెంట్, యూనివర్సిటీ సెలక్షన్స్ తీరు క్రీడాకారులను అయోమయానికి గురిచేసిందని సెలక్షన్‌లో పాల్గొన్న క్రీడాకారుడి తండ్రి బి.సుమంత్ ఆరోపించారు. ప్లేస్‌లో బాక్సింగ్ రింగ్ లేదని, డ్రా షీట్స్, స్కోర్ షీట్స్, క్యాలిఫైడ్ రిఫరీ, జడ్జెస్ మెడికల్ అసిస్టెన్స్ లేకుండా యూనివర్సిటీ సిబ్బందిని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. శాప్ గుర్తింపు లేని అసోసియేషన్ నుంచి రిఫరీలతో సెలక్షన్ నిర్వహించారని విమర్శించారు. వర్సిటీ సెలక్షనా లేక ప్రో బాక్సింగ్ సెలక్షనో అర్థంకాక విద్యార్థులు నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు.

నేల సారంపై రైతులకు సూచనలు

గుంటూరు రూరల్: నగర శివారు లాంఫాం వ్యవసాయ పరిశోధన స్థానంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రపంచ మట్టి దినోత్సవం సందర్భంగా రైతులు, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కేవీకే ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.యుగంధర్ కుమార్ మాట్లాడుతూ.. నేలల సంరక్షణ, పర్యవేక్షణ, నిర్వహణ గురించి వివరించారు. డీఏవో నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మట్టిలో జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవటం ద్వారా పంట దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రసాయన వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. మానవ మనుగడకు ఇది కీలకమని తెలిపారు. మట్టిలోని ఖనిజాల ప్రాముఖ్యత, జీవగణాల రక్షణ, భూపరిరక్షణ, భూ పరీక్షా పత్రాలను రైతులకు అందజేశారు. విద్యా సంస్థల్లో మట్టి పరీక్ష ప్రాముఖ్యతపై వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మట్టిని పరిరక్షించుకుని భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని, పంటలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఏవో సుబ్రమణ్యం, ఏడీఏ బీవీ శివకుమారి, ఏడీఏ ఝాన్సీవాణీరెడ్డి, డీపీటీ డి.వెంకటేశ్వర్లు, ఏవో రాజవంశీ, కేవీకే సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం గంగాదేవి, డాక్టర్ ఆర్‌కే సౌజన్యలక్ష్మి, శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సాయిల్ టెస్ట్ రిపోర్ట్స్, విత్తనాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోళ్లపాలెంలో చోరీ

- 12 సవర్ల బంగారు ఆభరణాలు అపహరణ
- అనుమానితుడిని విచారిస్తున్న పోలీసులు



చెల్లా చెదురుగా పడేసిన బీరువాలోని వస్తువులు

కోళ్లపాలెం(భట్టిప్రోలు): ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువాలోని రూ. 6.50 లక్షల వ్యయం చేసే 12 సవర్ల బంగారు ఆభరణాలు అపహరించుకుపోయిన సంఘటన భట్టిప్రోలు మండలం పెదపులివర్రు పంచాయతీ పరిధిలోని కోళ్లపాలెంలో చోటుచేసుకుంది. బాధితుడు నీలా నాగరాజు కథనం ప్రకారం.. నాగరాజు నిజాంపట్నంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రైవేట్ ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తున్నాడు. 10 నెలల కిందట స్వగ్రామంలోని తన ఇంట్లో కొంత సామాను తీసుకుని వెళ్లి అక్కడే కుటుంబంతో నివసిస్తున్నాడు. గ్రామంలోని ఇంట్లో అత్త, మామలు ఉంటున్నారు. అత్తమామలు ఈ నెల ఒకటో తేదీన నిజాంపట్నం వచ్చారు. ఇదే అదునుగా భావించిన ఆగంతకులు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తెరచి అందులోని 12 సవర్ల బంగారం తీసుకెళ్లారు. ఇంటికి వేసిన తాళం మాత్రం అలాగే ఉంది. అత్తమామలు బుధవారం రాత్రి కోళ్లపాలెం విచ్చేసి ఇంటి తాళం తీయగా బీరువాలోని వస్తువులు చెల్లా చెదురుగా పడి ఉండటంతో నాగరాజుకు సమాచారం అందించారు. హుటాహుటిన నిజాంపట్నం నుంచి కోళ్లపాలెం వచ్చిన నాగరాజు భట్టిప్రోలు పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందజేశాడు. ఎస్ఐ ఎం.శివయ్య సంఘటనా స్థలాన్ని గురువారం పరిశీలించారు. గ్రామానికి చెందిన దోవా కార్తీక్‌పై బాధితుడు అనుమానం వ్యక్తం చేయడంతో అతని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

- గుంటూరు, బాపట్ల, చెరుకుపల్లి, తెనాలిలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగస్తులకు వ్యాపారస్తులకు అందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు అమ్మబడును. కొనబడును. 8341323726

SERVICES

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 91699 22299
- బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. 83338 33368

SECOND SALE

- స్కూల్ మరియు కాలేజీలకు అవసరమైన విద్యార్థులు క్లాసు రూమ్‌లో చదువుకునే మంచి నాణ్యమైన పాత బెంచీలు అమ్మబడును. కావలసిన వారు సంప్రదించగలరు. ఫోన్ : 9100069416

WANTED

- Wanted Teaching and Non-Teaching Staff H.M, Clerk, Accountant for Moraiah High School, Pattaphipuram, Guntur. Cont: 0863-3566763, 8019535068
- రామబ్రదర్స్ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌బాయ్స్ & సేల్స్‌గర్ల్స్ కావలెను. వైటర్, ఐస్త్రీవర్ హెల్పర్ కూడా కావలెను.మంచిజీతం. రఘు మేన్షన్ 5/1 బ్రాడీపేట,గుంటూరు. 9391379724
- ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే వుంటూ ఒక గంట పార్ట్ టైం మాన్యువల్ వర్క్ చేయుటకు స్త్రీ / పు కావలెను. డీటైల్ పేమెంట్స్ వివరాలకు మీ పేరు వాట్సాప్ చేయండి. సంప్ర॥ 9885682589
- స్టోర్ కీపర్స్ కావలెను. అర్హతలు: ఒకటి లేదా రెండు సంవత్సరములు మెస్‌లో స్టోర్ కీపర్‌గా అనుభవం కలిగి ఉండాలి. విద్యార్హత: B.Com, జీతము : 15,000/-రూ॥లు, జీతంతో పాటు ఉచిత వసతి మరియు భోజనం సౌకర్యం కలదు. పని చేయుస్థలం: గుంటూరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 8978480429
- గుంటూరు నందు గల మా సంస్థ శ్రీ బాలాజీ హోం నీడ్స్ నందు పనిచేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. శాలరీ: 8000+ ఇన్సెంటివ్స్, అడ్రస్: సిటీ మార్కెట్. 8179243779, 9642981048
- ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ పురుషులు కావలెను. Qul:- టెన్త్ to డిగ్రీ, Sal:- 20k-30k మీ అడ్రస్ వాట్సాప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోమ్ అవకాశం కలదు. 8121818692
- విశ్రాంతి ఉద్యోగులకు శుభవార్త : గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు 10th పాస్, 50సం॥ పైవయస్సు వారు కావలెను 99899 09698
- శ్రీలక్ష్మి హోంకేర్ Hyd నందు వృద్ధులకు, పేషెంట్లకు సేవ చేయుటకు లేడీ టెలికాలర్స్, బేబీకేర్, ఇంటి/ వంటపనికి (స్త్రీ/పు) కా॥ జీతం: 17000-25000 రూం+మీల్స్ ఫ్రీ 93471 48051
- Swarga Group of Company:- కొత్తగా తెరవబడిన మా ఆఫీసులో పని చేయుటకు యువతి, యువకులు కావలెను. Age : 18 to 30, Qlf : 8th to Any Qualification. 99086 98139,8977652552.
- తెనాలి ఆటోనగర్‌లో ఉమా సిల్వర్ ఆర్టికల్స్ నందు (అకౌంట్స్) రేకర్లి బాధాలు గల మహిళలకు ఉద్యోగ అవకాశం. R.R. గాంధీ నాగ రాజన్ 94417 52167, 86393 75807

సాక్షి క్లాసిఫైడ్స్

గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4 లైన్లు)

ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే

ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

గుంటూరు

7075167541
7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4R, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008 ఎపి, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] తేది 08.01.2025 న "ఎక్కడ ఎలా ఉన్నది" "ఎక్కడ ఏది ఉన్నది" మరియు "ఎక్కడ ఏమున్నదో అది" [illegible]

ఇ-వేలం తేది & సమయం: 08.01.2025, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 08.01.2025, ఉ॥ గం॥ 10.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పీఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 08.01.2025, ఉ॥ 10.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడినవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
[illegible]	రూ. 2719.03 లక్షలు	ఆస్తి నెం.1: ఐటెం-1: [illegible] సెల్ డీడ్ నెం. [illegible]/2014 తేది: 27.04.2016 ప్రకారం ఎ. 0.79 సెంట్లు లేదా 0.32 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-2: [illegible] 9166/2014 తేది: 29.09.2014 ప్రకారం ఎ. 1.40 సెంట్లు లేదా 0.56 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-3: [illegible] 131, సెల్ డీడ్ నెం. 9167/2014 తేది: 29.09.2014 ప్రకారం ఎ. 1.62 సెంట్లు లేదా 0.66 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-4: [illegible] 10.10.2014 ప్రకారం ఎ. 0.32 సెంట్లు లేదా 0.13 హెక్టార్ల భూమి [illegible] మొత్తం విస్తీర్ణం ఎ. 4.13 సెంట్లు [illegible]	రూ. 407.78 లక్షలు	రూ. 40.78 లక్షలు
		ఆస్తి నెం.2: ఐటెం-1: [illegible] సెల్ డీడ్ నెం. 4694/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 3.58 సెంట్లు లేదా 1.432 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-2: [illegible] సెల్ డీడ్ నెం. 4501/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 1.18 సెంట్లు లేదా 0.472 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-3: [illegible] సెల్ డీడ్ నెం. 4646/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 1.34 సెంట్లు లేదా 0.536 హెక్టార్ల భూమి [illegible] ఐటెం-4: [illegible] సెల్ డీడ్ నెం. 4647/2007 తేది: 08.08.2007 ప్రకారం ఎ. 2.70 సెంట్లు లేదా 1.080 హెక్టార్ల భూమి [illegible] మొత్తం విస్తీర్ణం ఎ. 8.80 సెంట్లు [illegible]	రూ. [illegible] లక్షలు	రూ. 33.23 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 04.01.2025, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

[illegible] బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. [illegible] మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 /8160205051, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com / support.ebkray@procure247.com

తేది: 03.12.2024, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4D, 2వ అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ ఏపి-520008. ఫోన్: 8331011695. ఇ-మెయిల్: armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(2) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తులు మరియు చరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. [illegible] తేది 26.12.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "ఎక్కడ ఏది ఉన్నది" మరియు "ఎక్కడ ఏమున్నదో అది" [illegible]

ఇ-వేలం తేది & సమయం: 26.12.2024, ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) | ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 26.12.2024, ఉ॥ గం॥ 10.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పీఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 26.12.2024, ఉ॥ 10.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

క్ర. నెం	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విజయవాడకు బదిలీ చేయబడినవి)	బకాయి మొత్తం	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు [illegible]	రూ. 3334.10 లక్షలు	గుంటూరు జిల్లా [illegible] 2807/2018, తేది. 29-05-2018 మరియు 5490/2018, తేది. 19-11-2018 [illegible] 11616 చ.గజాలు [illegible]	రూ. 418.18 లక్షలు	రూ. 41.82 లక్షలు
2	గుంటూరు [illegible] బ్రాంచ్ M/s [illegible]	రూ. 43.78 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు మున్సిపల్ లిమిట్స్, గుంటూరు, గుంటూరు సబ్-జిల్లా, పాత గుంటూరు, [illegible] 19-16-265, డి.నెం.722/C, 711/A, 715/A, 722/D, 732/B, 712/A/3, సెల్ డీడ్ నెం: 9299/2014, తేది: 01.09.2014, ఫ్లాట్ నెం. 34 [illegible] 146.00 చ.గ॥ల రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 7.88 లక్షలు	రూ. 0.79 లక్షలు
			ఆస్తి నెం.2: గుంటూరు మున్సిపల్ లిమిట్స్, గుంటూరు, గుంటూరు సబ్-జిల్లా, పాత గుంటూరు, డి.నెం.722/C, 714/A, 715/A, 722/D, 722/E, 712/A/3, సెల్ డీడ్ నెం: 7894/2012 తేది 06.07.2012, ఫ్లాట్ నెం.52 లోని 149.00 చ.గ॥ల రెసిడెన్షియల్ స్థలం. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.00 లక్షలు	రూ. 0.80 లక్షలు
3	[illegible] బ్రాంచ్ M/s [illegible]	రూ. 2056.93 లక్షలు	గుంటూరు జిల్లా, [illegible] డి.నెం.225/1A, 225/1C [illegible] మొత్తం విస్తీర్ణం ఎ. 14.165 సెంట్లలోని [illegible]	రూ. 1276.77 లక్షలు	రూ. 127.68 లక్షలు
4	గుంటూరు మెయిన్ బ్రాంచ్ M/s [illegible]	రూ. 302.94 లక్షలు	ఆస్తి నెం-1: గుంటూరు జిల్లా [illegible] డి.నెం: 24/2 [illegible] ఎ. 0.22 సెంట్లు ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 8.70 లక్షలు	రూ. 0.87 లక్షలు
			ఆస్తి నెం-2: గుంటూరు జిల్లా [illegible] డి.నెం: 11/1, [illegible] 3572/2014 ప్రకారం ఎ. 0.93 1/4 సెంట్లు ఖాళీ భూమి. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 30.21 లక్షలు	రూ. 3.03 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం: 20.12.2024, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331011695

* బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com/ support.ebkray@procure247.com

తేది: 28.11.2024, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్